# కథ
*
# 2008



కథ 2008



# 19

14 ఉత్తమ కథల సంకలనం

# కథ 2008

*

సంపాదకులు

**వాసిరెడ్డి నవీన్**

**పాపినేని శివశంకర్**

కథాసాహితి

# KATHA - 2008

*Collection of best Short Stories of the year 2008*


***Publication No - 19***

***Writers***

Toleti Jaganmohan Rao, Addepalli Prabhu, Adepu Lakshmipathi, Madhurantakam Narendra, Kolakaluri Enoch, Ganteda Gouru Naidu, S. Sreedevi, Gulooru Balakrishna Murthy, Attada Appalnaidu, Sannapureddi Venkatarami Reddy, B. Ajay Prasad, Dr. V. Chandrasekhara Rao, Vivinamurthy, Vinodini

***Editors***

**Vasireddy Naveen**

**Papineni Sivasankar**

***Cover***

Paintings : **Kurella Srinivas**

Design : **Akshara Creators**

***Publication***

***Katha Sahiti***

164, Ravi Colony, Trimulgherry

Secunderabad - 500 015.

Ph : 040-2779 7691





***Copies available at***

**Visalandhra Book House,** Bank Street, Hyderabad and its Branches in A.P., **Navodaya Book House,** Kachiguda, Hyderabad, **Navayuga Book House,** Sultan Bazar, Hyderabad, **Navodaya Publishers,** Eluru Road, Vijayawada, **Disa Pusthaka Kendram,** Chikkadpally, Hyderabad, **Mani Book Stall,** Sun Day Market, Nellore, **Telugu Book Shop,** Kachiguda, Hyderabad, **Prabhava Book Shop,** Pogathota, Nellore.

Composed at **Akshara Creators,** Hyderguda, Hyd-029 Ph:23244088 & Printed at **Charita Impressions,** Azamabad Industrial Area, Hyderabad. Phs: 27678411, 65295078.

**Rs. 45.**

**$ 5**

# మా మాట

**2008** వ సంవత్సరంలో వివిధ పత్రికలు, కథా సంపుటాల్లో మొదటిసారి అచ్చయిన వందల కథల నుండి ఎంపిక చేసిన ఉత్తమ కథల సమాహారం ఈ **కథ 2008**.

కథాసాహితి ప్రచురిస్తున్న 19వ సంకలనం ఇది. **కథ 90**తో 1991లో ప్రారంభించిన ఈ ప్రయాణం ఇప్పటివరకూ క్రమం తప్పకుండా సాగుతూనే ఉంది.

ఈ 19 సంవత్సరాల ప్రయాణంలో కథాసాహితి ఎందరో సాహితీప్రియులను, రచయితలను, పాఠకులను మిత్రులుగా పొందగలిగింది. ప్రపంచంలోని అనేకమంది తెలుగు పాఠకులు ఈ పుస్తకం కోసం ఎదురు చూస్తున్నారనే స్పృహ కథాసాహితి బాధ్యతను ఎంతో పెంచింది.

ఇన్ని సంవత్సరాలుగా ప్రోత్సాహాన్ని అందించి ముందుకు నడిపిస్తున్న పెద్దలు ఎందరో ఉన్నారు. ముఖ్యంగా ప్రముఖ కవి **శివారెడ్డి**గారి ఆత్మీయ ప్రోత్సాహం మరువలేనిది. **కాళీపట్నం రామారావు, చేకూరి రామారావు, అల్లం రాజయ్య, భమిడిపాటి జగన్నాథరావు** వంటి సాహితీమూర్తులు, **నవోదయ రామ్మోహనరావు, జంపాల చౌదరి** వంటి సాహితీ ప్రియుల సహకారం కథాసాహితికి పెద్ద అండ.

ఈ సంకలనాలన్నీ కొన్ని నిర్దేశిత ప్రమాణాలతో, ఆకర్షణీయంగా రూపొందించడానికి ప్రయత్నం చేస్తున్నాం. దీనికి అనేకమంది సహకారం ఉంది. ముఖ్యంగా **అక్షర సీత**. ఈ సంకలనాలను తనవిగా భావించి కంపోజింగ్‌లోను, లే అవుట్‌లోను తను తీసుకొనే శ్రద్ధ ఇంతా అంతా కాదు. ఈ సంకలనాలన్నిటిని తన పర్యవేక్షణలో అచ్చు వేసింది **చరిత ఇంప్రెషన్స్ పరుచూరి సుబ్బయ్య**.

ఈ సంకలనానికి అడగ్గానే ముఖచిత్రం కోసం తన పెయింటింగ్స్‌ను అందజేసిన మిత్రుడు, చిత్రకారుడు **కూరెళ్ళ శ్రీనివాస్**కు కృజ్ఞతలు. ఈ సంకలనంలోని కథలకు ఆయా పత్రికల్లోని చిత్రకారులు వేసిన బొమ్మలను వాడుకున్నాం. వారికి కృతజ్ఞతలు.

ఇలా ఇందరి సహకారంతో ఈ సంకలనాలు వెలుగు చూస్తున్నాయి.

ఈ సంకలనాన్నీ పాఠకులు సాదరంగా ఆహ్వానిస్తారని ఆశిస్తున్నాం.

మీ
**కథాసాహితి**

# కృతజ్ఞతలు

గత పది సంవత్సరాలుగా శాశ్వత ప్రాతిపదికన **ఉత్తర అమెరికా తెలుగు సంఘం *(TANA)*** వారు అందిస్తున్న ఆర్థిక సహకారం వలన ఈ సంకలనాలు అతి తక్కువ ధరకు తెలుగు పాఠకులకు అందుతున్నాయి.

**తానా** సంస్థకు, దాని అధ్యక్షులు శ్రీ **కాకరాల ప్రభాకర్ చౌదరి**గారికి...

ఈ విషయంలో ఎంతో చొరవ తీసుకొని ఈ సంకలనాలను తమవిగా భావించి, అభిమానించే ఆత్మీయ మిత్రులు, **తానా** ప్రచురణల కమిటీ ఛైర్ పర్సన్ శ్రీ **జంపాల చౌదరి**గారికి...

**హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకొంటున్నాం.**

# కథా క్రమం


| | | | | |
|---|---|---|---|---|
| *1.* | **గాంధీగిరి** | ... | *తోలేటి జగన్మోహన రావు* | *1* |
| *2.* | **ఊరు గోదారి** | ... | *అద్దేపల్లి ప్రభు* | *19* |
| *3.* | **అసందిగ్ధ కర్తవ్యం** | ... | *ఆడేపు లక్ష్మీపతి* | *25* |
| *4.* | **నమ్మకం** | ... | *మధురాంతకం నరేంద్ర* | *43* |
| *5.* | **కొలిమి** | ... | *కొలకలూరి ఇనాక్* | *61* |
| *6.* | **మాయ** | ... | *గంటేడ గౌరునాయుడు* | *71* |
| *7.* | **రూపాయి చొక్కా** | ... | *ఎస్. శ్రీదేవి* | *85* |
| *8.* | **రామల్లి** | ... | *గూళూరు బాలక్రిష్ణ మూర్తి* | *95* |
| *9.* | **పందెపు తోట** | ... | *అట్టాడ అప్పల్నాయుడు* | *101* |
| *10.* | **సెగ లోగిలి** | ... | *సన్నపురెడ్డి వెంకటరామి రెడ్డి* | *109* |
| *11.* | **UFO** | ... | *బి. అజయ్‌ప్రసాద్* | *117* |
| *12.* | **క్రానికల్స్ ఆఫ్ లవ్** | ... | *డా॥ వి. చంద్రశేఖర రావు* | *127* |
| *13.* | **అగ్రహారం** | ... | *వివినమూర్తి* | *139* |
| *14.* | **తప్పిపోయిన కుమార్తె** | ... | *వినోదిని* | *155* |
| | **కథలు - కథకులు - 18 సంకలనాల కథల సూచి** | | | *168* |
| | **సంకలనాలు - ఆవిష్కరణలు** | | | *175* |

# మంచి కథలన్నీ ఉత్తమ కథలు కాలేవు

## పాపినేని శివశంకర్

కళ్ళ ముందు జరుగుతున్న బ్రహ్మాండమైన 'అభివృద్ధి' కథారచయితల కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నది. ఊరు గోదారి మీద ఆనకట్టలు గట్టి, నది తడిలో సేదదీరే బ్రతుకుల్ని ఆవిరి చేసే అభివృద్ధి అది. నమ్ముకున్న నేలని ఆర్థికమండలి చేసి, ఊరు ఒడిలో చల్లగా ఉన్నవాళ్ళకి ఒలుకుల దిబ్బలు కూడా లేకుండా తరిమి కొట్టే మాయదారి అభివృద్ధి అది. అడవుల్లో ప్రాజెక్టులు కట్టి, అడవి బిడ్డల్ని వేటాడే అభివృద్ధి అది. ఏ ప్రజాప్రమేయం లేని, ఏ శాస్త్రీయ ప్రణాళిక లేని ఇంత లావు అభివృద్ధి రహస్యమేమిటో టెండర్ల వెనక కమిషన్లు చెపుతాయి. కార్పొరేట్‌ల ఖాతాలు చెపుతాయి. గమనించాలే కాని అధినేతల చిద్విలాసపు చిరునవ్వులు కూడా చెపు తాయి. 'ప్రాజెక్టు గట్టడం ప్రభుత్వానికి అవసరం. కాంట్రాక్టు మన కంపెనీకి అవసరం. ఉద్యోగం మనకి అవసరం.' ఇదీ తతంగం. 'గోదారి మీ యమ్మా బాబుల సొత్తు గాదు. అది గవర్నమెంటుది. గవర్నమెంటు దాన్ని అమ్మేస్తుంది,' అంటుంది అభివృద్ధి. మరి దాని మాయవలలో చిక్కిన ప్రజలేనుకుంటున్నారు? 'మనం ఊరిడిసి పోయేదీ లేదు, గోదార్నిడిసి పోయేదీ లేదు.' ఈ విధమైన సరికొత్త సంక్షోభాన్ని ఈ సంకలనంలో *ఊరు గోదారి, మాయ, రూపాయిచొక్కా* కథలు ముక్కోణంగా హృదయంతో ఆవిష్క రిస్తున్నాయి.

ఈ క్రమంలోనే పల్లెటూళ్ళ మూలాలు కదలబారుతున్నాయి. వృత్తి సంబంధాల్లో మార్పులు వస్తున్నాయి. కొలిమి మంటల రంగులు మారుతున్నాయి. 'అన్నదమ్ముల్లా పలకరించుకోవాల్సిన రైతు, కమ్మరి శత్రువుల్లా మాట్లాడుకోవటం వెనుక దాగి ఉన్న రహస్యం ఆకలే కదా?' (కొలిమి). గ్రామాలు ఆధునికం అవుతున్నాయి. వ్యాపార మయం అవుతున్నాయి. మనుషులు శిథిలమవుతున్నారు. 'పిడకలు మునిగిపోయి

రాళ్ళు తేలిపోతున్నాయిరా నాయినా! ఊరు ఇంతకుమనుపులాగ లేదు.' 'ఆధునికత దేన్నీ మిగల్చదు. యేదీ కనబడదు. అంతా బూడిద,' అంటున్నాడు కథకుడు. ఈ కదలికల్ని *కొలిమి, పందెపుతోట* కథలు సరళంగా, సాఫీగా, గొప్ప స్థానీయతతో చూపిస్తున్నాయి.

కులసంబంధాల్లో వస్తున్న వేగవంతమైన మార్పుల్ని రెండు విభిన్న కోణాల్నుంచి సునిశితంగా వ్యాఖ్యానించిన కథలు *అగ్రహారం, తప్పిపోయిన కుమార్తె.* అగ్రహారాలు అక్కడ మునిగి, గేటెడ్ కమ్యూనిటీల్లో తేలుతున్నాయి. రెండింటికీ విచిత్రమైన పోలిక ఉంది. అగ్రహారాల్లో వర్ణవ్యవస్థ, గేటెడ్ కమ్యూనిటీల్లో డబ్బు కట్టిన గోడలు మనిషిని మనిషికి దూరం చేస్తున్నాయి. నిజానికి, 'జ్ఞానం అందరికీ అబ్బితే అగ్రహారాలు, సంపద అందరికీ అందితే గేటెడ్ కమ్యూనిటీలు అవసరం లేదు,' అనేది కథకుడి సదవగాహన.

ఇక దళిత కులాల ఊర్ధ్వముఖాభివృద్ధి (upward mobility)లో రకరకాల సమస్యలు తలెత్తుతున్నాయి. అందులో సంస్కృతికి సంబంధించిన సమస్య ఒకటి. జ్ఞానంతో, సామాజిక స్థాయిలో ఎదుగుతున్న క్రమంలో, మౌలిక సంస్కృతి మర్చిపోయి, అగ్రవర్ణీకరణ చెందటానికి తాపత్రయపడటం ప్రమాదం. ఆ ప్రమాదంలో పడి తప్పిపోబోయి, 'తనున్న సంస్కృతికే ఓ గౌరవాన్ని ఎందుకివ్వలేకపోయిందో' తెలుసుకొని, సరిదిద్దుకున్న 'కిరస్తానీ దళిత ఆడపిల్ల' *తప్పిపోయిన కుమార్తె.*

మనిషి ప్రకృతిలో లీనమయ్యే *వైనం రామల్లి* కథ చెపితే, దూరమయ్యే విధానం *యుఎఫ్ఓ* వివరిస్తుంది. 'నాగరికత పురోభివృద్ధిలో మనిషి ప్రకృతి నుంచి వేరు చెయ్యబడుతున్నాడు. ఇప్పుడు ప్రతి చర్య జీవితానికి వ్యతిరేకమే. దాని వలన మనం సాధించబోయేది అర్థరహిత జీవిత విధానం మాత్రమే,' అంటున్నాడు ఒక అంతరిక్ష యాత్రికుడు. సైన్స్ ఫిక్షన్‌ని తాత్త్వికతతో అనుసంధానించిన అద్భుతమైన కథ *యుఎఫ్ఓ.*

భార్యాభర్తల సంబంధంలో మగవాడి వికృత స్వభావాన్ని, కనపడని మైక్రో ఓవెన్ మంటని *సెగలోగిలి ఉత్తమ పురుష*లో సున్నితంగా వ్యాఖ్యానిస్తే, గాంధీయంలోని డొల్లతనాన్ని *గాంధీగిరి* అపహాస్యం చేస్తుంది.

కథన నైపుణ్యం కథని ఉన్నతీకరిస్తుందని చెప్పటానికి ఈ సంకలనంలోని *నమ్మకం, అసందిగ్ధ కర్తవ్యం, క్రానికల్స్ ఆఫ్ లవ్* కథలను పరిశీలించవచ్చు. 'Art lies in concealing of art' అని ఒక పెద్దమనిషి చెప్పాడు. ఆ కళాకౌశలం *నమ్మకం* కథలో కనపడుతుంది. కథావస్తువులో కీలకమైన సంగతికి గల కారణం సంపాదన యావలో రక్త సంబంధం కూడా తెగిపోవటం. ఆ కారణాన్ని తెర వెనకే కదిలిస్తూ తెర ముందు

దాని పరిణామ కార్యాలన్నీ వర్ణిస్తూ పోతాడు రచయిత. సంయమనం కోల్పోని, తొణుకు బెణుకు లేని కథాగమనం, అదే నిబ్బరం క్రానికల్స్ ఆఫ్ లవ్‌లోనూ ఉంది. కార్పొరేట్ జీవన సమ్మర్ధంలో నూతన దాంపత్యంలోని ఆర్ద్రత ఆవిరైపోయే వైనం కాలంలో ఖండఖండాలుగా, క్రమపద్ధతిలో వర్ణించబడింది. ఆ వర్ణనలో ఒక చిత్రం లోని వర్ణరాహిత్యం, ఒక గీతంలోని లయరాహిత్యం భీతి గొల్పుతాయి. ఇక అసందిగ్ధ కర్తవ్యంలో భిన్నాంశాల పోహళింపు ద్వారా సాధారణ కథాగమనంలో ఒక సంకీర్ణత, గాఢత కలిగాయి. ప్రధాన పాత్రలోని మనస్సంఘర్షణ అంతర్వాహినిగా సాగింది.

❖

ఇప్పటి రచయితలు రెండు రకాల సమస్యలు ఎదుర్కొంటున్నారనిపిస్తుంది. ఒకటి- కళాత్మతకి చెందింది. బుద్ధి కుశలత గల రచయితలు సమాజంలో జరిగే మార్పుల్ని సూక్ష్మంగా గమనిస్తున్నారు. అవి వ్యక్తుల బ్రతుకుల్ని ఎలా అల్లకల్లోలం చేస్తున్నాయో లోతుగా చూడగలుగుతున్నారు. చూసినదాన్ని వాస్తవికంగా చూపగలుగుతున్నారు. నిజాయితీగా మలచగలుగుతున్నారు. సందేహం లేదు. అయితే వాస్తవికత గల, నిజాయితీ గల రచనలు వాటంతట అవి గొప్ప రచనలు అవుతాయని కొంతమంది రచయితలు, పాఠకులు భ్రమపడటంలోనే ప్రమాదం ఉంది. మంచి కథా వస్తువుతో కొనసాగే రచనలు కేవలం విషయప్రధానంగా, లేదా డాక్యుమెంటరీలుగా, లేదా పేలవంగా మిగిలిపోవటానికి కారణం ఏమిటి? అవి కళాత్మకంగా రూపొందక పోవటమే. విషయాన్ని కొత్తగా, వైవిధ్యభరితంగా ఆవిష్కరించటం అవసరం. సన్నివేశ కల్పనలో, సంభాషణ నిర్వహణలో, ప్రారంభంలో ముగింపులో కళాత్మకత ఉంటుంది. వైరుధ్య కల్పన, విలక్షణశైలి, మాంటేజ్, మాంత్రిక వాస్తవికత మొదలైన కళాపద్ధతులు కథలకు అన్వయించటంతో వాటికి బిగువు, సొగసు అబ్బుతాయి.

రెండోది- తాత్త్వికతకి సంబంధించింది. మంచి కథలన్నీ ఉత్తమ కథలు కాలేవు. మంచి కథలు తత్కాల సమస్యల్ని వాస్తవికంగా విశ్లేషించటంలో సఫలమవుతాయి. ఆ సమస్య అక్కడిదే. ఆ సమస్య అప్పటికే. దానికి సార్వకాలికత్వం ఉండదు. ఉత్తమ కథలు సమస్యల లోతుల్లోకి ప్రయాణించి వాటికి, సర్వమానవతకి గల సంబంధాన్ని ఆవిష్కరిస్తాయి. ఉన్నతస్థాయిలో వాటిని వ్యాఖ్యానిస్తాయి. ఆ క్రమంలో సాధారణీకరణ చెందుతాయి. జీవన తాత్త్వికతని ప్రతిపాదిస్తూ నిరంతర పఠనీయా లవుతాయి.

అభిరుచి గల పాఠకులు ఎటువంటి కథలు కోరుకొంటున్నారు? కథా సంపాదకులకు ఈ సంగతి కూడా చాలా ముఖ్యమైందే. ఓ పాఠకురాలు ఈ సందర్భంగా రెండు మూడు సూచనలు చేసింది. అవేమిటంటే-

1. ఉత్తేజకరమైన (ఇన్స్పిరేషనల్) కథలను ఎన్నిక చెయ్యండి అని. అంటే ఏమిటి? ఆమె ఉద్దేశంలో కేవలం సన్నివేశ చిత్రణతోనే కథలు ఆగిపోరాదు. జీవితోత్తేజాన్ని కూడా అవి కలిగించాలని. నిజమే. ఉత్తమ కథలుగా మనం తలచే చాలా కథలు జీవితం ఎట్లా ఉన్నదో చెపుతున్నాయి. ఎందుకట్లా ఉందో కూడా చెపుతున్నాయి. ఆపైన అక్కడే ఆగిపోతున్నాయేమో. అంటే ఒక దుస్థితి నుంచి మనిషి బయటపడే దారేమిటో యోచన చెయ్యలేకపోతున్నాయా? అంతటి జీవితాకాంక్ష, నమ్మకం ఇవ్వలేక పోతున్నాయా? ఆ నమ్మకం ఇవ్వలేకపోవటానికి కారణం ఏమిటి? బహుశః రచయితకే అటువంటి నమ్మకం లేకపోతున్నదా? ఒక అనుకూల (పాజిటివ్) పార్శ్వం నుంచి అతను బ్రతుకును పరామరిక చెయ్యలేకపోతున్నాడా? ఆలోచించాలి.

2. విలువలు తెలిపే కథలను అందించాలి అనేది రెండో సూచన. ఇది మొత్తం మీద జీవిత సంస్కారానికి సంబంధించిన అంశమనిపిస్తుంది. చదువు, ఉద్యోగం, స్త్రీ, పురుష సంబంధం, సహజీవనం, మానవ సంబంధాలు మొదలైన ఎన్నో విషయాలు రచయితలు పరిశీలిస్తున్నారు. వాటిలో లోపాలను సున్నితంగా విమర్శిస్తున్నారు. సందేహం లేదు. దాంతోపాటు ప్రత్యామ్నాయ విలువల్ని బలంగా ప్రతిపాదించాలి అనేది ఈ సూచన సారాంశం.

ఈ సంకలనంలోని కథల్లో లోపాలుండవచ్చు. *గాంధీగిరిలో* సడలుతనం, *రామల్లిలో* లోతు తక్కువ, *క్రానికల్స్ ఆఫ్ లవ్‌లో* కార్యకారణం బలంగా ప్రతిపాదింపబడకపోవటం, *తప్పిపోయిన కుమార్తె* కథ చివర వాచ్యత వంటివి చర్చనీయాంశాలు కావచ్చు. ఏ మంచి కథ అయినా మరికొంత పూరణ కోరుకోవచ్చని నా అవగాహన. అట్లాగే ఏ సంకలనం కూడా సర్వసమగ్రం కాదు, సాపేక్షం మాత్రమే.

*24 జూన్ 2009, డిట్రాయిట్*

# 1

# గాంధీగిరి

❖

**తోలేటి జగన్మోహన రావు**





ఇటీవల సినిమాల ద్వారా విస్తృతంగా ప్రచారంలోకి వచ్చిన గాంధీగిరి తత్త్వం యొక్క నాణానికి ఉన్న మరొక ముఖాన్ని వ్యంగ్యంగా, సునిశిత హాస్యంతో చెప్పిన కథ ***గాంధీగిరి.*** రచయిత తోలేటి జగన్మోహనరావు 2 డిసెంబర్ 1945లో పుట్టారు. వీరి మొదటి కథ **మనుషులు చేసిన దేవుళ్ళారా** 1977లో **ఆంధ్రజ్యోతి** వారపత్రికలో అచ్చయింది. రెండు కథా సంపుటాలు- ***లక్ష్మీ కటాక్షం, తోలేటి జగన్మోహనరావు కథలు*** ప్రచురించారు. మరో కథా సంపుటం అచ్చులో ఉంది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగిగా రిటైరయ్యి ఢిల్లీలో ఉంటున్నారు.

***చిరునామా: 1056, బాబా కరఖ్‌సింగ్ మార్గ్, కొత్త ఢిల్లీ - 110 001.***



ఎన్ని జన్మల వైరమో గాని నాకు మనశ్శాంతి లేకుండా చేసింది టైగర్. అంటే మా గ్రౌండ్ ఫ్లోర్ వాళ్ళ పెంపుడు కుక్క.

ఆనంద్‌నగర్ కాలనీలో ఆ ఫ్లాట్ చూసీ చూడగానే ఇష్టపడ్డాను. బాల్కనీ లోంచి ప్రతి గది కిటికీలోంచి ఎదురుగా ఉన్న పార్కు కనిపిస్తూ ఉంటుంది. అందుచేత కొంచెం ఖరీదు ఎక్కువైనా వెంటనే కొనేశాను, లక్కీగా ఆ ఫ్లాట్ దొరికిందని పొంగిపోతూ. కానీ, ఫ్లాట్‌లో దిగినరోజు నుంచే నా కష్టాలు ప్రారంభమయ్యాయి.

మా కాలనీలో బ్లాకులన్నీ నాలుగు అంతస్తులవి, లిఫ్టు లేదు. ప్రతీ బ్లాకులోనూ అటు నాలుగు, ఇటు నాలుగు ఫ్లాట్లు. పైకి వెళ్ళడానికి మధ్యలో మెట్లు. ఫ్లాట్‌లో దిగిన రోజు సాయంత్రం కూరలు కొనుక్కుని హుషారుగా వస్తుంటే మెట్ల దగ్గర ఒక కుక్క కనిపించింది. చిన్న తల, మధ్యలో పెద్ద పొట్ట. మళ్ళీ తోక దగ్గర సన్నగా. అదేం జాతి కుక్కో కాని ఊరపందిలా అడ్డంగా బలిసి వింతగా ఉంది. గ్రౌండు ఫ్లోరు వాళ్ళు దాన్ని మెట్ల దగ్గర కట్టేశారు.

నేను మెట్లెక్కబోతుంటే అది భౌ అంటూ నా మీదకు దూకింది. నేను ఉలిక్కిపడి రెండడుగులు వెనక్కు గెంతాను. నేను అడుగు ముందుకు వేసినప్పుడల్లా అది అరుస్తూ నా మీదకు దూకి దారి అటకాయించసాగింది.

‘వీళ్ళకి సివిక్ సెన్సు లేదు. మెట్ల దగ్గర వెధవ కుక్కని కట్టేశారు,’ అని విసుక్కుంటూ గ్రౌండ్ ఫ్లోర్లో ఎవరున్నారా అని చూశాను. తలుపు పక్క నేమ్‌ప్లేటు మీద ‘జి. పాపారావు,’ అని కనిపించింది.

నేను విసుగ్గా కాలింగ్ బెల్లు నొక్కాను. లోపల గంట గణగణలాడింది. కాని తలుపులు తెరుచుకోలేదు.

“పాపారావుగారూ... పాపారావుగారూ,” అని కేకలేస్తూ తలుపులు దబదబ బాదుతూ, కాలింగు బెల్లు నొక్కుతూ, అయిదు నిమిషాలు తంటాలు పడ్డాక, తలుపు మెల్లిగా తెరుచుకుని ఓ భీకరాకారం ప్రత్యక్షమైంది.

అయిదున్నరడుగుల పొడవు... దాదాపు అంతే వెడల్పున్న... చాకలిబాన మీద ఫుట్‌బాలు పెట్టినట్లు మెడ కనిపించకుండా తల... బానపొట్ట కింద అడ్డదిడ్డంగా గళ్ళ లుంగీ... అంటకత్తెర వేసిన తల... ఎర్రగా ఉబ్బిన కళ్ళు. నాకు చాలా ఆశ్చర్యం కలిగించిన విషయం ఏమిటంటే ఆయనకీ, ఆయన కుక్కకీ చాలా పోలికలున్నాయి. ఆ కుక్కని అయిదున్నరడుగుల పొడుగు, వెడల్పులకు సాగదీసి, రెండు కాళ్ళ మీద నిలబెట్టి మనిషి

రూపం ఇస్తే ఎలా ఉంటుందో అలా ఉన్నాడాయన. నిద్ర లేచాడో లేక మందు సీసా కింద పెట్టి వచ్చాడో తెలియదు కానీ, అసురసంధ్యవేళ నిద్ర లేచిన రాక్షసుడిలా ఉన్నాడు ఆయన.

తలుపు మెల్లిగా తీసి ఏమీ మాట్లాడకుండా, నన్ను పై నుంచి కింది దాకా పురుగుని చూసినట్లు మెల్లిగా చూశాడు.

ఆ చూపుకు నేను కొంచెం తడబడి, "నమస్కారం పాపారావుగారూ. నేను పై ఫ్లాట్లో ఇవ్వాళే దిగాను. నా పేరు బి.ఎస్. రావు. బి. సన్యాసిరావు. మిమ్మల్ని కలుసుకున్నందుకు చాలా సంతోషంగా ఉంది," అంటూ రాని సంతోషం మొహం మీదకు తెచ్చుకుని చెయ్యి ముందుకు చాపాను.

నన్ను కలుసుకోవడం సంతోషంగా ఉందో లేదో చెప్పలేదు ఆయన. 'అసలు నేనన్నది ఆ ఫుట్‌బాలులోకి వెళ్ళిందా,' అని నాకు సందేహం కలిగింది. నా సందేహ నివృత్తి చేస్తూ రాక్షసుడి కుడిచెయ్యి మరమనిషి చెయ్యి లేచినట్లు స్లోమోషన్లో లేచి నా చెయ్యి గట్టిగా పట్టుకుంది. అది మనిషి స్పర్శలా లేదు. గోడకో, స్తంభానికో ప్రాణం వచ్చి నా చెయ్యి పట్టుకున్నట్లనిపించింది.

"మీ కుక్క... నన్ను... పైకి వెళ్ళనివ్వడంలేదు."

రాక్షసుడు నన్ను మళ్ళీ ఓ నిమిషం మెల్లిగా చూసి, కుక్కకేసి తిరిగి "టై...గ...ర్...ర్," అని అరిచాడు. పులి గాండ్రించినట్లయింది. టైగర్ మెట్ల దగ్గర నుంచి కదలి తోకాడిస్తూ ఆయన దగ్గరకు వెళ్ళింది. ఆయన మరి మాట్లాడకుండా ధన్‌మని నా మొహం మీదే తలుపేసేశాడు. నాకేసి చూడనైనా లేదు. 'ఈయనకి మేనర్స్ లేదు,' అనుకుంటూ నేను మెట్లెక్కాను.

పాపారావుగారికి అలా కంప్లెయింట్ చేసినందుకు టైగర్‌కి కోపం వచ్చిందను కుంటా. వీడికి మన తడాఖా చూపించాలి అని నిశ్చయానికొచ్చినట్లు నేను మెట్ల దగ్గర కనిపించినప్పుడల్లా 'బొంయిమ'ని మొరుగుతూ నా మీదకు దూకడం మొదలుపెట్టింది.

"ఏవిటి మాష్టారూ ఈ న్యూసెన్సు...' అన్నాను పారారావుగారితో కొంచెం విసుగ్గా.

"న్యూసెన్సు చేస్తున్నది మీరా? నేనా?" ఎదురుతిరిగాడు ఆయన.

"నేను న్యూసెన్సు చేస్తున్నానా?"

"కాకపోతే ఏమిటి? పైన ఆరు ఫ్లాట్ల వాళ్ళు తిరుగుతున్నారు. ఎవరి దగ్గర నుంచీ ఏ కంప్లెయింటూ లేదు. మీరు ఒక్కళ్ళే గోల చేస్తున్నారు."

"నేను గోల చేస్తున్నానా?"

"ఇది గోల కాదా?"

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=99**